పత్రికా స్వేచ్ఛను హరించడం అప్రజాస్వామికం



స్టేషన్‌ఘన్‌పూర్: నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టులు



తరిగొప్పులలో వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు



పాలకుర్తి టౌన్: నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు

సాక్షి నెట్‌వర్క్: పత్రికా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, సాక్షి మీడియాపై ఆంధ్రప్రదేశ్ పోలీసులతో సోదాలు, దాడులు చేయించడం అప్రజాస్వామికమని పలువురు అన్నారు. జిల్లా వ్యాప్తంగా సాక్షి మీడియాపై ఏపీ ప్రభుత్వం దాడులను నిరసిస్తూ శుక్రవారం నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాక్షిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అన్నారు. పలు సంఘాల, పార్టీ నాయకులు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో కొడకండ్ల మార్కెట్ చైర్‌పర్సన్ నల్ల ఆండాళ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భిక్షపతి, యూత్ అధ్యక్షుడు మండల యాకేష్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు మసురం రవీందర్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్‌గౌడ్, సీపీఐ జిల్లా నాయకుడు ఎండీ.రహ్మతుల్లా, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎండీ.యూనస్, చల్లా చందర్‌రెడ్డి, కనకం గణేష్, కుంభం కుమార్, గుండె మల్లేష్, రంజిత్, ప్రజా సంఘాల నాయకులు గుర్రం నవీన్, కొలిపాక రంజిత్, సింగారపు రమేష్, బిల్లా తిరుపతిరెడ్డి, తీగల దయాకర్, దేవరుప్పుల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఈటూరి విజయ్‌కుమార్, నల్ల లక్ష్మీపతి, ఊడుగు సందీప్‌కుమార్, పత్తేపురం శేఖర్, సారయ్య, సోమేష్, గోవర్ధన్, బీఆర్‌ఎస్ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ రామ్ సింగ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ, బీఆర్‌ఎస్, సీపీఎం మండల నాయకులు గండిపెల్లి యాకయ్య, పైండ్ల రవి, పయ్యావుల భిక్షపతి, రాములు, సుంకరబోయిన యాదగిరి, రాజన్న, మోర్‌సింగ్, నల్ల శ్రీను, చింతకింది నగేష్, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య, గిరిజన సంఘం జిల్లా నాయకులు లకవత్ సురేష్‌నాయక్, గుగులోత్ శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు దొపటి రవి, ఎడవెల్లి కుమార్, గడ్డం వరుణ్, జర్నలిస్టులు మేరుగు మధు, దాసరి యాకయ్య, జిలుకర రాజు, గేదేపాక కిరణ్, కోతి సుధాకర్, తూటి పరుశరాములు, జంగిలి భిక్షపతి, మేకల శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డెబోయిన హరికుమార్, పంబాల మల్లేశం, నాయకులు దాచేపల్లి రాజయ్య, కైసర్, ఈసూఫ్, మురళీకృష్ణ, బండారి మల్లయ్య,చిలుముల విజయభాస్కర్, గార్నెపల్లి అరవింద్, ముదిరాజ్ మహాసభ ఇన్‌చార్జ్ చిలువేరు లింగం, పండుగ కనుకయ్య, బత్తిని సురేందర్, నరహరి, తాళ్లపల్లి పోషయ్య, ముద్దసాని వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, బూస యాదగిరి, నరసింహులు, బైరి శ్రీకాంత్, ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి రవి, జిల్లా సహాయ కార్యదర్శి బొనగిరి శ్రవణ్‌కుమార్, జఫర్‌గఢ్ జర్నలిస్టులు వేణుగోపాల్, బుడిగే సురేష్, నల్లతీగల వెంకన్న, తిప్పరబోయిన గిరిప్రసాద్, బైరి భరత్‌కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ ఇల్లందుల బాబు, సీపీఎం నాయకుడు కాట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల: నిరసనలో మాట్లాడుతున్న మార్కెట్ చైర్‌పర్సన్ ఆండాళ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు



జఫర్‌గఢ్: నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు



బచ్చన్నపేట: నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు, నాయకులు



దేవరుప్పులలో..

'బీసీల మనోభావాలతో కాంగ్రెస్ ఆటలు'

జనగామ: బీసీల మనోభావాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ ఆరోపించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు..బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు శనివారం ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు బీజేపీ నుంచి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు.

బీసీలను వంచిస్తున్న కాంగ్రెస్

జఫర్‌గఢ్: 42 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ విమర్శించారు. మండలంలోని కూనూర్ గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నగేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం వివిధ పార్టీల నుంచి పలువురు రమేశ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఐలోని అంజిరెడ్డి, నవీన్‌రెడ్డి, నాయకులు ఎండి వలిపాష, శౌధర్‌రెడ్డి, రడపాక ప్రదీప్, ఇల్లందుల సారయ్య, మారపల్లి రవి, యాదగిరి, అన్నెపు రమేష్, లింగయాదవ్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఆహ్వానం



జనగామ: సలాం జనగామ (జిల్లా చారిత్రక పరిమళం) పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా రావాలని కోరుతూ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ను ఆహ్వానించారు. శుక్రవారం జనగామ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆహ్వానించారు. కార్యక్రమంలో రచయిత సాంబరాజు యాదగిరి, పిట్టల కుమార్, కృష్ణ, నక్క సురేష్, అయిల సోమ నర్సింహచారి పాల్గొన్నారు.

క్లుప్తంగా

యువత ముందుకు రావాలి



జనగామ: పాత రాజకీయ నాయకులు పోయి, కొత్త రాజకీయ నాయకులు రావాలనే పిలుపుతో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ చైతన్య యాత్ర జిల్లాలో ప్రారంభించడం జరిగిందని యువతీయువకులు రాజకీయాల్లోకి రావాలని టీపీఆర్పీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర రవికుమార్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి లేని తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న చైతన్య యాత్ర తొలిరోజు పట్టణంలో ప్రారంభమైందన్నారు. ఈ యాత్రలో రాష్ట్ర నాయకులు దాసరి శ్యామ్‌రావు, పావిల సురేష్ పాల్గొన్నారు.

మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలి

పాలకుర్తి టౌన్: పత్తి రైతుల ప్రయోజనాల రక్షణ కోసం సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా అవినీతి, అక్రమాలు జరగకుండా రూ. 10,075 మద్దతు ధరతో పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం అధ్యక్షుడు బచ్చు శ్రీలత, నాయకులు బెల్లి సంపత్, సమ్మ్క ఇంద్రారెడ్డి, గడ్డ వెంకన్న, బెల్లి సతీష్, పనికర భాస్కర్ పాల్గొన్నారు.

జిల్లా పరిశీలకులను కలిసిన కాంగ్రెస్ నాయకులు

జనగామ: జనగామ డీసీసీ అధ్యక్ష పదవికి ఆశావాహుల నుంచి దరఖాస్తు పత్రాలను స్వీకరించి జిల్లా పర్యటన ముగించుకొని వెళ్తున్న ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లు దేబాసిస్ పట్నాయక్, వరుణ్ గౌడ్‌లను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శుక్రవారం మర్యాదపూర్వంగా కలిసి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో జిల్లా యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, భాను, వెంకటేష్, ప్రభాకర్, రాజు, అరవింద్‌గౌడ్, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న కడియం శ్రీహరి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి గత 22 నెలలుగా నియోజకవర్గంలో చేసింది శూన్యమని, గోబెల్స్ ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఛాగల్లులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అల్లుడు, ఎంపీ డాక్టర్ కావ్య భర్త నజీర్ ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆయన ఆరోపించారు. భూదందాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో బదిలీలు తదితర అన్ని విషయాల్లో చక్రం తిప్పుతున్నారని మండిపడ్డారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో నేడు బీసీ జాక్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, నాయకులు ఇనుగాల నర్సింహారెడ్డి, కనకం గణేష్ పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ల అందజేత



చిల్పూరు: పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు శుక్రవారం హైదరాబాద్ ఇన్ఫోసిస్ కంపెనీకి చెందిన 8 కంప్యూటర్లను కంపెనీ ప్రతినిధులు రాపాక స్వాతినాగరాజు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రస్తుతం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి తహసీల్దార్ బాసెట్టి హరిప్రసాద్ ఇటీవల పాఠశాల విద్యార్థుల కోసం కంప్యూటర్లను విరాళంగా అందజేయాలని కోరారని తెలిపారు. వెంటనే స్పందించి హెచ్‌ఎం ఎల్లంబట్ల విజయ్‌కుమార్ సమక్షంలో అందజేయడం జరిగిందన్నారు. పీఈటీ దేవ్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

తరిగొప్పుల: పశువులకు గాలికుంటు వ్యాధి సోకితే పాడి రైతులు తీవ్రమైన నష్టాలను చవిచూడాల్సి వస్తుందని, గాలికుంటు నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని జిల్లా మానిటరింగ్ అధికారి సారంగపాణి అన్నారు. మండల పశువైద్యాధికారి శశాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలోని కనీలకుంటలో చేపట్టిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి పశువులకు టీకాలు వేశారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి



నర్మెట: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ ముజ్తాబ

నర్మెట: ప్రభుత్వం ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మొహసిన్ ముజ్తాబ, డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అన్నారు. బొమ్మకూర్, మలక్‌పేట, మచ్చుపహాడ్, గండిరామారం, అమ్మాపురంలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కేంద్రాలను ప్రారంభించిన వారు మాట్లాడారు. ఏపీఎం ప్రమీల, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ ధరావత్ లక్ష్మి, గొల్లపల్లి కుమార స్వామి, ఫరీదుల యాదయ్య, సీసీ మమత, ఏఈఓలు జగదీస్, భవాని, భూక్య జయరాం,ప్రజ్ఞాపురం శ్రీధర్, గొల్లపల్లి బాలచందర్ ఆంగోత్ రవి పాల్గొన్నారు.

పాలకుర్తి: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని చిట్యాల ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ లావుడ్య మంజుల భాస్కర్ అన్నారు. అయ్యంగారిపల్లి, కోతులబాద, దుబ్బతండా, లక్ష్మీనారాయణపురం, మైలారం, ముత్తారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్ పర్సన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి ప్రారంభించారు. మార్కెట్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ చైర్మన్ రాఘవరావు, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్, మాజీ సర్పంచ్ యాకాంతరావు, సేవాదళ్ రాష్ట్ర నాయకుడు గుగ్గిళ్ల ఆదినారాయణ, ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్, అద్దూరి రవిందర్‌రావు, రైతులు తదిరులు పాల్గొన్నారు.

కొడకండ్ల: రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్న ఏకై క ప్రభుత్వం తెలంగాణలోని సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల అండాలు అన్నారు. గిర్నితండ, మొండ్రాయి, పాలకొండ, పాకాల, నర్సింగాపురం, రంగాపురం గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు రవిందర్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించాలి

బచ్చన్నపేట: రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేతవెంకటాచారి అన్నారు. పలు గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, బండకింది హరిబాబుగౌడ్, ఆముదాల మల్లారెడ్డి పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్‌రెడ్డి అన్నారు. మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం ప్రసాదరావు, ఈజీఎస్ ఏపీఎం ప్రేమయ్య, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు హైమ పాల్గొన్నారు.

బంద్‌ను జయప్రదం చేయాలి

సాక్షి నెట్‌వర్క్: బీసీ రిజర్వేషన్ అమలు కోసం బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నేడు(శనివారం) తలపెట్టిన బంద్‌ను జయప్రదం చేయాలని ఆ సంఘాల నాయకులు శుక్రవారం పిలుపునిచ్చారు. కాగా, బంద్‌కు సీపీఐ, సీపీఎం, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మార్పీఎస్, పలు సంఘాల నాయకులు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేబినెట్‌లో ఆమోదించినా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకొంటుందని, బంద్‌కు వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు సహకరించాలని కోరారు. ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీసీల బంద్‌కు కాంగ్రెస్ మద్దతు

జనగామ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తలపెట్టిన బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ వర్గాల న్యాయహక్కుల కోసం అన్ని విధాలుగా పోరాడతామని, రాహుల్ గాంధీ ఆశయ సాధనలో సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. బంద్‌లో కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బీజేపీ వైఖరిని ఎండగట్టాలి: సీపీఎం



బీసీల బిల్లును పార్లమెంటులో ఆమోదించకుండా గవర్నర్‌ను అడ్డం పెట్టుకొని బీసీలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వ వైఖరిని ప్రజలు ఎండగట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ బంద్‌లో పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ రూరల్: పిల్లల ఆరోగ్య విషయంలో తప్పనిసరిగా పోషకాహార నియమాలను పాటించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. జిల్లా కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్‌లో పోషణ మాసం ముగింపు సమావేశాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆర్డీఓ గోపిరామ్, జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా పంచాయితీ అధికారి, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

చిల్పూరు: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయమని, అనవసరం లేని వారు చేసే ఆరోపణలను పట్టించుకోనని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మల్కాపూర్, చిల్పూరు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే శ్రీహరి శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, మండల ప్రత్యేకాధికారి మాధవీలత, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంపీఓ మధుసూదన్, ఐకేపీ ఏపీఎం పిట్టల నరేందర్, చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన అవసరం



పాలకుర్తి టౌన్: సీపీఆర్‌పై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న 108 సిబ్బంది



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

పాలకుర్తి టౌన్: గుండెపోటు సమయంలో గోల్డెన్ సెకండ్లు వృథా చేయవద్దని 108 ఈఎంటీ అజయ్ కుమార్, పైలెట్ రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో ప్రయాణికులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు.

స్టేషన్‌ఘన్‌పూర్: ఆకస్మికంగా సంభవించే గుండెపోటు వచ్చిన సందర్భాల్లో సీపీఆర్ చేసి గుండెను తిరిగి పనిచేసేలా చేసే ప్రథమ చికిత్సపై స్టేషన్‌ఘన్‌పూర్ 108 అంబులెన్ సిబ్బంది ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ బస్టాండ్ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటీ హరికృష్ణ, పైలట్ రాజన్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో గోల్డ్‌మెడల్ సాధించిన ప్రసన్న




ట్రైనర్ విక్రాంత్‌తో ప్రసన్న

తరిగొప్పుల: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో గురువారం నిర్వహించిన కరాటే పోటీల్లో మండలకేంద్రానికి చెందిన సీహెచ్. ప్రసన్న అండర్–17 ,52 కేజీల విభాగం కరాటే కుమితేలో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ విక్రాంత్ (జపాన్ కరాటే బ్లాక్ బెల్ట్ టూ డాన్ ట్రైనర్) మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రసన్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు.

గుంతల పూడ్చివేత

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌కు సంబంధించిన రహదారికి గుంతలు ఏర్పడి అధ్వాన్నంగా తయారైంది. దీంతో విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ సభ్యులు పట్టపురి సదయ్యగౌడ్ సొంత ఖర్చులతో మోరం పోయించి గుంతలు పూడ్చించారు.

సన్మానం



దేవరుప్పుల: తెలంగాణ రాష్ట్రంలో మూడు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల్లో సెక్షన్- 1995 మే 31 ద్వారా ఇద్దరికి మించి పిల్లలు కలిగిన తల్లిదండ్రులకు ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఎత్తి వేసేలా పాటుపడిన వ్యవస్థాపక అధ్యక్షుడు, టీజీజీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ అభిమాన్ గాంధీనాయక్‌ను బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి ఘనంగా సన్మానించారు. గత ఏడు సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ గత, ప్రస్తుత ప్రభుత్వాలపై రాష్ట్ర జేఏసీ పక్షాన తీవ్ర ఒత్తిడి వల్లనే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో పాత చట్టాన్ని రద్దు చేయడం హర్షణీయమన్నారు. బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్ రావు, చింత రవి, బొబ్బల అశోక్ రెడ్డి ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎంబీబీఎస్ సీటు సాధించిన 'సెయింట్ మేరీస్' విద్యార్థి

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థి దామెర వంశీప్రకాష్ నీట్ పరీక్షలో ఆల్ ఇండియా 32,189, స్టేట్ ర్యాంక్ 421 సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఈ మేరకు స్థానిక సెయింట్ మేరీస్ స్కూల్‌లో విద్యార్థి వంశీప్రకాష్‌ను పాఠశాల యాజమాన్యం శుక్రవారం అభినందించింది. అనంతరం ప్రిన్సిపాల్ షైనీడోమీ, కరస్పాండెంట్ జోసెఫ్ మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర స్థాయి సందర్శన

జఫర్‌గఢ్: వార్షిక పాఠ్య ప్రణాళికలో భాగంగా కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి విద్యార్థులు శుక్రవారం క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా గ్రామ చెరువుతో పాటు పలు ప్రదేశాలను విద్యార్థులు సందర్శించారు. హెచ్‌ఎం పర్వేజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కారు బోల్తా పడి పలువురికి గాయాలు

బచ్చన్నపేట: మండలంలోని వంగసుదర్శన్‌రెడ్డి నగర్ గ్రామం వద్ద కారు ప్రమాదంలో పలువురికి గాయాలు అయిన సంఘటన శుక్రవారం జరిగింది. ఎల్లంల పాస్టర్ సంజీవ్‌కుమార్ కారు ప్రమాదవశాత్తు బోల్తా పడగా అందులో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

పత్తి కొనుగోలు చిల్లర కాంటాలను నిలువరించాలి

దేవరుప్పుల: పల్లెల్లో పత్తి కొనుగోలు చిల్లర కాంటాలను నిలువరించి సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఎం అనుబంధ రైతు సంఘం మండల అధ్యక్షుడు పయ్యావుల భిక్షపతి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపు మేరకు ఆందోళన చేపట్టి పత్తి, వరి రైతుల ప్రయోజనాల రక్షణ కోసం ధాన్యం, సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల ఆవశ్యకత, అవినీతి, అక్రమాలు అరికట్టాలని తహసీల్ అధికారులకు వినతి పత్రాన్ని అందించారు.

సీపీఎం నిరసన

జనగామ రూరల్: రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బిల్లును అమలు చేయకుండా బీసీలకు అన్యాయం చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు.

హెల్త్ ప్రొఫైల్ కార్డుల పంపిణీ

తరిగొప్పుల: తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా డిస్ట్రిక్ అడ్మినిస్ట్రేషన్ దిక్సూచి స్టూడెంట్ హెల్త్ ప్రొఫైల్ కార్డులను మండలకేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పీ ప్రశాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఆటోను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

జనగామ: జిల్లా కేంద్రం హైదరాబాద్‌రోడ్డు పెట్రోలు బంకు సమీపంలో ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొట్టిన ప్రమాదంలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. జనగామ నుంచి ఉప్పల్‌కు వెళ్తున్న ఆర్టీసీ ఓ పేషెంట్‌ను తీసుకు వెళుతున్న ఆటోను ఢీ కొట్టడంతో స్వల్ప గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ మాత్రం నిర్లక్ష్యంగా పారిపోయే ప్రయత్నం చేయగా, అక్కడే విధుల్లో ఉన్న ఓ కానిస్టేబుల్ వెంబడించి పట్టుకున్నారు. ఆటో యూనియన్ సభ్యులు అక్కడి వచ్చి ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఆటో డ్యామేజీ కాగా, అందులో ఉన్న పేషెంట్ ఒక్కసారిగా షాక్‌కు గురైంది.

వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

దేవరుప్పుల: అంతర్జాతీయ పేదరికం నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని సీతారాంపురంలోని అనాథ ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు దామెర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: కొన్నె గ్రామానికి చెందిన కర్రె లక్ష్మి మృతి చెందింది. కాగా బాధిత కుటుంబ సభ్యులకు ఆ గ్రామ సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ రూ. 5వేల సాయం శుక్రవారం అందజేశారు.

సీజేఐపై దాడికి యత్నించిన వారిపై చర్య తీసుకోవాలి

సాక్షి నెట్‌వర్క్: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి యత్నించిన వారిపై చర్య తీసుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పలు మండలాల్లో నిరసన ర్యాలీలు తీసి తహసీల్దార్లకు వినతిపత్రం అందజేశారు. నాయకులు బొట్ల మహేశ్, చెరుపెల్లి యాదగిరి స్వామి , జలగం నరేష్, పడమటింటి నర్సింహ, కొంగరి రాములు మాదిగ, గువ్వల రవి, ముక్క నర్సింగరావు, బిర్రు నగేష్, శ్రీధర్, ఏలియా, నవీన్, అశోక్ పాల్గొన్నారు.

రూ.లక్ష విలువైన మేకల అపహరణ

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన కుంచాల అంజయ్యకు చెందిన 4 మేకపోతులు, 8 మేకలను గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించడంతో రూ.లక్ష వరకు నష్టం జరిగినట్లు బాధితుడు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అంజయ్య గురువారం సాయంత్రం వ్యవసాయ బావి వద్ద ఉన్న కొట్టంలో మేకలను వదిలి ఇంటికి వెళ్లాడు. ఉదయం కొట్టం వద్దకు వెళ్లగా మేకలు కనిపించలేదు. అతడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జనగాం బ్రాయిలర్ చికెన్ రేట్లు

హోల్‌సేల్ రేటు	- 119/-
రిటైల్ లైవ్	- 142/-
విత్ స్కిన్	- 210/-
స్కిన్ లెస్	- 232/-